

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో “మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం” అమలుపై నివేదిక

**ఏప్రిల్ 2020- డిసెంబర్ 2020**


లిబ్ టెక్ ఇండియా 28/01/2021

మెయిల్: libtech.asara@gmail.com | +91 92465 22344

వెబ్సైటు -http://libtech.in / @LibtechIndia @libtechindia


ఫోటో క్రెడిట్స్: జయంత్ సూరిశెట్టి

# పరిచయం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (2005), దేశం లోని ప్రతి గ్రామీణ కుటుంబం ఉపాధిని పొందడానికి చట్టపరమైన అర్హతను కల్పిస్తుంది.

**పథకం లోని కార్మికులకు ఉపాధి హామీ చట్టం కల్పిస్తున్న కీలక హక్కులు:**

1. **100 రోజుల పని:** ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరం లో వంద రోజుల పనికి చట్ట బద్ధమైన హామీ
2. **నిరుద్యోగ భృతి:** పని కోరిన పదిహేను రోజుల లోపు దరఖాస్తుదారునికి ఉపాధి కల్పించకపోతే, ఆ దరఖాస్తు దారునికి రోజువారీ నిరుద్యోగ భృతి చెల్లింపు.
3. **ఆలశ్యానికి నష్టపరిహారం:** ఒకవేళ పని పూర్తియైన తేదీ నుండి పదిహేను రోజుల లోపు వేతనాలు చెల్లించకపోతే, కార్మికునికి నష్ట పరిహారం పొందే హక్కు.

# ఈ నివేదిక గురించి

ఈ నివేదిక, అందుబాటులో గల ప్రభుత్వ సమాచారం(డేటా ను) ఆధారం గా తయారు చేయబడింది. అన్ని విశ్లేషణలకు ఏప్రిల్ నుండి డిసెంబర్ సమాచారం ఉపయోగించుకున్నాం. కల్పించబడిన ఉపాధి , జారీ చేసిన జాబ్ కార్డులు , వేతన చెల్లింపులకు సంబంధిత సమస్యలు ఈ నివేదికలో విశ్లేషించబడ్డాయి. జనవరి 03, 2021 నాటికి అందుబాటులో ఉన్న పబ్లిక్ డేటా ను ఉపయోగించి విశ్లేషించడమైంది.

ఈ నివేదికలో కొత్త కార్మికుల నమోదు, మొత్తం / సగటు పనిదినాలు, మరియు సాంకేతిక సమస్యల కారణంగా చిక్కుకున్న కార్మికుల వేతన చెల్లింపుల వివరాలు ఉంటాయి. MGNREGA అమలు ను మెరుగుపర్చడానికి ఈ నివేదిక సహకరిస్తుందని ఆశిస్తున్నాం.

# ప్రధాన గణాంకాలు

2020-21 సంవత్సరం లో MGNREGA అమలు కోసం మొత్తం దేశం స్థాయిలో పోల్చితే ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కొన్ని ముఖ్యమైన గణాంకాలను ఈ క్రింది పట్టిక చూపిస్తుంది.

| క్రమ. సంఖ్య | అంశం | జాతీయ స్థాయిలో | రాష్ట్ర స్థాయి లో | ఏపీ లో నిష్పత్తి |
|---|---|---|---|---|
| 1 | ప్రారంభించినప్పటి నుండి జారీ చేయబడిన జాబ్ కార్డుల సంఖ్య | 14.76 కోట్లు | 0.67 కోట్లు | 4.57% |
| 2 | 2020-21 సం.. నకు ఆమోదించబడిన లేబర్ బడ్జెట్ | 333.15 కోట్ల రోజులు | 25.25 కోట్లు రోజులు | 7.58% |

| | | | | |
|---|---|---|---|---|
| 3 | 2020-21 సం..లో ఇప్పటి వరకు కల్పించిన పని (రోజులలో) | 303.67 కోట్ల రోజులు | 22.19 కోట్లు రోజులు | 7.31% |
| 4 | 2020-21 సం..లో ప్రతి కుటుంబానికి సగటున అందిన పని దినాలు | 44.15 రోజులు | 47.06 రోజులు | - |
| 5 | 2020-21 సం..లో ప్రతి వ్యక్తి కి రోజుకు సగటు వేతనం | 200.26 | ₹ 229.45 | -- |
| 6 | 2020-21 సం..లో కేంద్రం విడుదల చేసిన మొత్తం నిధులు | ₹ 86195.88 కోట్లు | ₹ 7818.12 కోట్లు | 9.07% |
| 7 | ఏ వ్యయం లేకుండా నిల్ (NIL) గా ఉన్న పంచాయతీల సంఖ్య | 7,708 | 6 | .08% |
| 8 | సాంకేతిక సమస్యల కారణంగా పెండింగ్ లో ఉన్న మొత్తం వేతనాలు | ₹ 209.72 కోట్లు | ₹ 5.16 కోట్లు | 2.46% |

పట్టిక *1: ఉపాధి హామీ పథకం అమలు భారత దేశ స్థితి vs ఆంధ్ర ప్రదేశ్ లో స్థితి*

## 1. జారీ చేసిన జాబ్ కార్డులు

ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి హామీ పథకంలో 2020-21లో 3,85,833 జాబ్ కార్డుల ద్వారా 6,28,349 మంది కొత్త కార్మికులు MGNREGA లో నమోదు చేసుకున్నారు. ఉపాధి హామీ పథకం రాష్ట్రంలో ప్రారంభమైనప్పటి నుండి జారీ చేయబడిన అన్ని జాబ్ కార్డులలో ఇది దాదాపు 6%. జారీ చేసిన జాబ్ కార్డుల సంఖ్య మరియు నమోదు చేసుకున్న కార్మికుల సంఖ్య జిల్లా వారీగా ఉన్న ట్రెండ్స్ గ్రాఫ్ -1 లో చూడవచ్చు.




గ్రాఫ్ 1: 2020-21 ఆర్థిక సంవత్సరంలో MGNREGA లో చేర్చబడిన జాబ్ కార్డుల సంఖ్య మరియు కార్మికుల సంఖ్య

## 2. ఉపాధి

గత రెండేళ్లతో పోల్చితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అందించే ఉపాధిలో ఈ సంవత్సరం 32% (2019-20 తో పోల్చితే), 7.7% (2018-19 తో పోల్చితే) వృద్ధిని సాధించింది




గ్రాఫ్-2 ఆంధ్రప్రదేశ్ లోని చివరి మూడు ఆర్థిక సంవత్సరాలలో జనరేట్ చేసిన పని దినాలు .

### 2.1 జిల్లాల వారీగా అందించబడ్డ ఉపాధి.

రాష్ట్రంలోని మెజారిటీ జిల్లాల్లో ఈ వృద్ధి చూడవచ్చు. గత మూడేళ్లలో కల్పించిన ఉపాధిలో జిల్లాల వారీగా ఉన్న మార్పులను గ్రాఫ్ 3 లో చూడవచ్చు. రాష్ట్రంలో ఉపాధి కల్పనలో 245.26 లక్షల పని దినాలతో విజయనగరం జిల్లా అగ్రస్థానంలో ఉండగా, , ఎస్.పి.ఎస్.నెల్లూరు జిల్లా 99.55 లక్షల ఉపాధి పని దినాల తో చిట్టచివరి స్థానంలో ఉంది.




గ్రాఫ్ 3: 2020-21 ఆర్థిక సంవత్సరం లో జనరేట్ చేసిన ఉపాధి పని దినాలు జిల్లాల వారీగా .

2020-21లో కడప, కర్నూలు, ప్రకాశం మరియు నెల్లూరు జిల్లాల్లో తప్ప, మిగిలిన అన్ని జిల్లాలు గత మూడేళ్లలో అత్యధికంగా ఉపాధి ఈ సంవత్సరంలో నమోదు అయ్యింది.

## 2.2 వివిధ వర్గాలకు కల్పించిన ఉపాధి

### 2.2.1 మహిళా కార్మికులకు అందించే ఉపాధి

సాధారణంగా రాష్ట్రంలో మహిళా కార్మికుల ఉపాధి పని దినాలు పురుష కార్మికుల పని దినాలు కంటే ఎక్కువ, గత మూడేళ్ళలో కూడా ఇదే మనం చూడవచ్చు. అయితే, మహిళల పని వాటా 2019-20 నుండి 2020-21 వరకు 3.72% పడిపోయింది, అదే కాలానికి పురుషుల పని దినాలు పెరిగాయి **మహిళా కార్మికుల భాగస్వామ్యం మునుపటి సంవత్సరంతో సమానంగా ఉంటే, వారు అదనంగా *3.15* కోట్లు పనిదినాలు పొందేవారు తద్వారా వారికి *199.39* కోట్లు రూపాయల వేతనాలు అదనంగా లభించేవి.**

ఏదేమైనా, గత మూడు సంవత్సరాలుగా పురుషుల శాతం మరియు మహిళల పని దినాల వాటా వ్యత్యాసం మధ్య అంతరం తగ్గిందని గమనించాలి. గత మూడేళ్ల ధోరణిని గ్రాఫ్-4 లో చూడవచ్చు




గ్రాఫ్- *4:* గత మూడేళ్లుగా పురుషులు *Vs* మహిళలు జనరేట్ చేసిన ఉపాధి శాతం.

### 2.2.2 ఎస్సీ, ఎస్టీ కార్మికులకు కల్పించిన ఉపాధి

2019-20 నుండి 2020-21 వరకు ఎస్సీ కార్మికులకు లభించిన ఉపాధి వాటా దాదాపు 2% పెరిగింది. అదే అధ్యయన కాలానికి ఎస్టీల ఉపాధి వాటా కొద్దిగా తగ్గింది. ఎస్సీ మరియు ఎస్టీ లకు లభించిన ఉపాధి హామీ పని దినాలను దిగువన ఉన్న గ్రాఫ్ 5- లో చూడవచ్చు.




*గ్రాఫ్ 5: గత మూడేళ్లుగా రాష్ట్రంలో ఎస్టీ, ఎస్సీలు జనరేట్ చేసిన ఉపాధి శాతం రాష్ట్రవ్యాప్తంగా*

### 2.2.3 రాష్ట్రవ్యాప్తంగా సగటు పనిదినాలు మరియు కల్పించబడిన ఉపాధి

2020 సంవత్సరంలో అందించిన ఉపాధిలో పెరుగుదల ఉన్నప్పటికీ -21, గత రెండేళ్లతో పోలిస్తే, 8.62% కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని కల్పించారు.

మరో మాటలో చెప్పాలంటే, 2020-21 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పొందిన కుటుంబాలు 46,71,690 అయితే ఇందులో కేవలం 4,02,733 కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని అందింది, ఇది రాష్ట్ర స్థాయిలో కేవలం 8.62% మాత్రమే.

MGNREGA కోసం నమోదు చేయబడిన ప్రతి కుటుంబానికి 47 రోజుల కన్నా కొంచెం ఎక్కువ పని లభించింది. అయితే ఈ చట్టం ప్రతి కుటుంబానికి 100 రోజుల పనికి హామీ ఇస్తుంది. విజయనగరం జిల్లాలోని MGNREGA కార్మికులకు 60 రోజుల కన్నా ఎక్కువ పని లభించగా, కర్నూలులో కార్మికులకు 35 రోజుల పని మాత్రమే వచ్చింది. జిల్లా వారీగా ట్రెండ్స్ క్రింద టేబుల్ 2 లో ఇవ్వబడ్డాయి.

| క్రమ. సంఖ్య | జిల్లా పేరు | ఉపాధి పొందిన కుటుంబాలు (జాబ్ కార్డుల సంఖ్య) | 100 రోజుల పని దినాలను పూర్తి చేసిన కుటుంబాల సంఖ్య | ప్రతి కుటుంబానికి సగటున లభించిన పనిదినాలు |
|---|---|---|---|---|
| 1 | అనంతపురం | 409447 | 62487 | 59.12 |
| 2 | చిత్తూరు | 315669 | 51611 | 54.5 |
| 3 | తూర్పు గోదావరి | 420943 | 32001 | 44.38 |

| | | | | |
|---|---|---|---|---|
| 4 | గుంటూరు | 338694 | 7560 | 29.74 |
| 5 | కడప | 252001 | 28850 | 52.83 |
| 6 | కృష్ణ | 291773 | 10660 | 37.69 |
| 7 | కర్నూలు | 358408 | 9640 | 35.24 |
| 8 | ప్రకాశం | 481933 | 43208 | 50.67 |
| 9 | SPS నెల్లూరు | 250767 | 8517 | 36.11 |
| 10 | శ్రీకాకుళం | 429677 | 20484 | 47.45 |
| 11 | విశాఖపట్నం | 381928 | 57616 | 58.77 |
| 12 | విజయనగరం | 404064 | 42768 | 60.7 |
| 13 | వెస్ట్ గోదావరి | 336386 | 16273 | 39.67 |
| | మొత్తం | 4671690 | **391675** | **47.37** |

*టేబుల్-2 2020-21లో ఆంధ్రప్రదేశ్‌లో MGNREGAలో 100 రోజుల పని అందుకున్న టార్గెటెడ్ Vs వాస్తవ సంఖ్య కుటుంబలలో జిల్లా వారీ వివరాలు.*

**7 జిల్లాల్లో రాష్ట్ర సగటు((47.37 ) పని దినాల కంటే ఎక్కువ పని దినాలు లభించాయి.**

## 3. చెల్లింపు సమస్యలు

MGNREGA చట్టం ప్రకారం కార్మికుల పని పూర్తయిన 15 రోజుల్లోపు కార్మిక వేతనాలు చెల్లించాలని ఆదేశాలు ఉన్నపటికీ, సాధారణంగా అలా జరగదు. కేంద్రం, సమయానికి నిధులు విడుదల చేయకపోవడం దగ్గర నుండి సాంకేతిక సమస్యల వరకు దీనికి కారణం. " డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ " లోఉత్పన్నమయ్యే సాంకేతిక సమస్యల వల్ల పలు చెల్లింపులు ఆగిపోతుంటాయి. చెల్లింపులను కేంద్ర ప్రభుత్వం ప్రాసెస్ చేసిన తరువాత కూడా, జాబ్ కార్డు, బ్యాంక్ ఖాతా ఆధార్‌కు లింక్ కావడంలోపలు సమస్యల కారణంగా, చెల్లింపుల్లో కొంత భాగం బ్యాంక్ స్థాయిలో చిక్కుకుపోతుయి.

రిజెక్ట్డ్ పేమెంట్లు అంటే కేంద్రం నుండి వేతనాలు ప్రాసెస్ చేయబడినా, సాంకేతిక లోపాల కారణంగా ఆగిపోయినవి. రిజెక్ట్డ్ పేమెంట్స్ అంటే బౌన్స్ చెక్ లాంటివి. సస్పెండ్ చెల్లింపులు అంటే కార్మికుల జాబ్ కార్డుకు మ్యాప్ చేయబడిన ఆధార్ లేదా బ్యాంక్ ఖాతా వివరాలు MISలో లేనప్పుడు సస్పెండ్ పేమెంట్లు జరుగుతాయి.

### 3.1 రిజెక్ట్డ్ మరియు సస్పెండ్ చెల్లింపులు

జాతీయ స్థాయిలో రిజెక్ట్డ్ చెల్లింపులు రూ. 209.72 కోట్లు వున్నాయి, అయితే ఈ మొత్తంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధి కార్మికులు 2.46% వేతనం పొందాలి. అంటే 40 వేల లావాదేవీలకు సంబంధించిన 5.16 కోట్ల రూపాయల కంటే ఎక్కువ చెల్లింపులు నిలిచిపోయాయి.

జిల్లాల వారీగా రిజెక్ట్ మరియు సస్పెండ్ అయిన చెల్లింపు వివరాలను గ్రాఫ్-6 చూడవచ్చు




విజయనగరం జిల్లాలో అత్యధిక సంఖ్యలో ఉపాధి పని దినాలు కల్పించబడినా, బ్యాంకుల వద్ద వేతనాల రిజెక్ట్ మరియు సస్పెండ్ చేసిన చెల్లింపుల విషయానికి వస్తే చివరి స్థానంలో ఉంది. అంటే అతి ఎక్కువ పనిదినాలు కల్పిస్తూ కూడా సాంకేతిక సమస్యల్ని నివారించగలిగారు.

# లిబ్ టెక్ ఇండియా గురించి

భారతదేశంలో ప్రజా సేవల మెరుగుదలపై ఆసక్తి కలిగిన కొందరు ఇంజనీర్లు, సామాజిక కార్యకర్తలు మరియు సామాజిక శాస్త్రవేత్తలు కలసి **లిబ్ టెక్ ఇండియా** పేరుతో ఒక బృందంగా ఏర్పడి, గత 8 ఏళ్ళు గా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలతో సహా దేశం లో పలు రాష్ట్రాల్లో పని చేస్తున్నారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలు పై అధ్యయనం చేసి, ఎప్పటికప్పుడు నివేదికలను అందించడం లిబ్-టెక్ ఇండియాముఖ్య కార్యక్రమాలలో ఒకటి.

## నివేదిక రూపొందించిన సభ్యులు

**అనుష్క కాలే | అశోక్ దనవత్ | చక్రధర్ బుద్ధ | కౌసల్య ఆళ్ల | కిషోర్ బి.డి..స్.**

**లావణ్య తమంగ్ | రణధీర్ మళ్ల | సుగుణ భీమరశెట్టి | వెంకట కృష్ణ కగ్గా**